క్లుప్తంగా

ఎంపీటీసీ స్థానాల తుది జాబితా

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలో 12 ఎంపీటీసీ స్థానాలకు తుది జాబితాను సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ భానోతు జయరాం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 30వ తేదీన ఎంపీటీసీ స్థానాల ముసాయిదాను విడదల చేశామని చెప్పారు. 1, 2వ తేదీలలో అభ్యంతరాలను పరిశీలించామని, మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు.

ఎంపీడీఓగా బాధ్యతలు


బాధ్యతలు స్వీకరిస్తున్న రాంప్రసాద్

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి ఎంపీడీఓగా రాంప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కుకునూరుపల్లి నూతన మండలంగా ఏర్పడినప్పటికినీ కొండపాక ఎంపీడీఓ కార్యాలయం నుంచే పనులు కొనసాగాయి. ఈ క్రమంలో ప్రభుత్వం అక్కడ సూపరింటిండెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రాంప్రసాద్‌కు బాధ్యతలను అప్పగించింది. కొండపాక ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ శ్రీనివాస్, తహసీల్దార్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించక పోవడం దారుణం


మాట్లాడుతున్న వెంకట్‌స్వామి గౌడ్

మిరుదొడ్డి(దుబ్బాక): కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు కేటాయించక పోవడం దారుణమని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరి వెంకట్‌స్వామి వాపోయారు. సోమవారం అక్బర్‌పేట–భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి కూడా రాష్ట్రానికి నిధులు రాబట్టడంలో విఫలమయ్యారన్నారన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం తెలంగాణపై కక్ష సాధింపు చర్యలు అవలంభిస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు కమలాకర్, బాలు, పద్మాగౌడ్, సురేందర్‌రెడ్డి, సుధాకర్, చందు పాల్గొన్నారు.

పదవులు శాశ్వతం కావు


వనితారెడ్డి దంపతులను సన్మానిస్తున్న నాయకులు

దుబ్బాక: పదవులు శాశ్వతం కావని, చేసిన సేవలే ప్రజల గుండెల్లో పదిలంగా ఉంటాయని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గన్నె వనితారెడ్డి అన్నారు. 18వ వార్డు బీఆర్‌ఎస్ కమిటీ ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనను కౌన్సిలర్‌గా గెలిపించి చైర్‌పర్సన్‌ను చేసిన 18వ వార్డు ప్రజలను జీవితంలో మరువలేన్నారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజల కష్ట సుఖాల్లో అండగా ఉంటానని చెప్పారు. బీఆర్‌ఎస్ వార్డు అధ్యక్షుడు భాను, నాయకులు దుబ్బయ్య, మధు, పుష్పాంజలి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న సేవా సమితి ప్రతినిధులు

కోహెడ(హుస్నాబాద్): కోహెడలో అయ్యప్ప ఆలయ నిర్మాణానికి అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం భూమిపూజ నిర్వహించారు. ఆలయ నిర్మాణంలో భాగస్వాములైయిన దాతలకు సేవా సమితి ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మల, ప్యాక్స్ చైర్మన్ దేవేందర్‌రావు, ధర్మయ్య, మాజీ సర్పంచ్‌లు జగన్‌రెడ్డి, రవీందర్, రమేశ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మందుబాబులకు జరిమానా

సిద్దిపేటకమాన్: మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి కోర్టు జరిమానా విధించింది. సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలో పలు ప్రాంతాలలో తమ సిబ్బందితో కలిసి వారం రోజుల క్రితం నిర్వహించిన తనిఖీల్లో 14మంది పట్టుబడ్డారు. వారిని కోర్టులో సోమవారం హాజరుపర్చగా న్యాయమూర్తి వారికి రూ.22,500 జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు.

విద్యాస్వరూపిణీ నమోస్తుతే...

- ఘనంగా వసంత పంచమి ఉత్సవం
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- సరస్వతీ మాతకు ప్రత్యేక పూజలు
- ఉత్సాహంగా సామూహిక అక్షరాభ్యాసాలు

ప్రముఖ ఆలయాలు, పాఠశాలల్లో వసంత పంచమి మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని చండీ హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయించారు. మోతెలోని సరస్వతీ దేవికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య ప్రత్యేక పూజలు చేశారు. దివంగత మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి సతీమణి విజయలక్ష్మి, ఆయన తనయుడు చెరుకు శ్రీనివాస్‌రెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు.


ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సరస్వతి శిశుమందిర్‌లో సామూహిక అక్షరాభ్యాసాలు


మిరుదొడ్డి(దుబ్బాక): పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి దంపతులు


మిరుదొడ్డి(దుబ్బాక): ప్రత్యేక పూజలు చేస్తున్న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య


హుస్నాబాద్: సరస్వతి పూజలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు


చిన్నకోడూరు(సిద్దిపేట): అనంతసాగర్ సరస్వతీ క్షేత్రంలో..


గజ్వేల్‌రూరల్: సరస్వతీ మాతకు పూజలు చేస్తున్న నిర్వాహకులు


సిద్దిపేటఅర్బన్: తడ్కపల్లిలోని సరస్వతి ఆలయంలో..


మిరుదొడ్డిలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న తల్లులు


సిద్దిపేటజోన్: శోభాయాత్రలో నృత్యం చేస్తున్న చిన్నారులు

పేదలకు అనుకూలంగాలేని బడ్జెట్

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య

గజ్వేల్‌రూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు వ్యతిరేకంగా, సంపన్నులకు అనుకూలంగా ఉందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య అన్నారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వద్ద సీఐటీయూ గజ్వేల్ ఇండస్ట్రియల్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు ఆయన మాట్లాడుతూ సంపన్న వర్గాలకు గతంతో పోల్చితే 3 శాతం రాయితీలు తగ్గించడం వల్ల ప్రత్యక్ష పన్నులు పెరిగి పేద, మధ్య తరగతి ప్రజలపై భారం పడుతుందన్నారు. బడ్జెట్‌లో కార్మికులకు ఎలాంటి సంక్షేమ పథకాలకు నిధుల కేటాయింపు లేదని వాపోయారు. ఉపాధి హామీ పథకానికి నిధులను తగ్గించారని, రైతులు, కార్మికులకు నష్టం కలిగించే ఈ బడ్జెట్‌ను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు స్వామి, వేణుగోపాల్, చంద్రశేఖర్‌రెడ్డి, నర్సింహులు, శ్రీనివాస్, నర్సింహారెడ్డి, మహేందర్‌రెడ్డి, కుమార్, వెంకట్రాములు, ప్రవీణ్, రాజశేఖర్ పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు

ఆటపాటలతో కూడిన బోధన అందించాలి

గజ్వేల్‌రూరల్: చిన్నారులకు ఆటపాటలతో కూడిన బోధన అందించినపుడే వారు ఇష్టంగా నేర్చుకుంటారని అదనపు సీఐ ముత్యంరాజు అన్నారు. పట్టణంలోని 5వ అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం ఆయన సందర్శించారు. పరిసరాలను పరిశీలించి టీచర్ నాగరాణి, ఆయా లావణ్యను అభినందించారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం, ఇతర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రం కార్పొరేట్ పాఠశాల మాదిరిగా ఉందన్నారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.


చిన్నారితో ముచ్చటిస్తున్న ముత్యంరాజు

అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

దుబ్బాక: పశువుల అంగడిలో తై బజార్ వసూలు చేస్తున్న కూలీలపై దాడిచేసిన కమ్మరపల్లికి చెందిన గొర్రెల వ్యాపారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలంగాణ మాలమహానాడు సోషల్ మీడియా రాష్ట్ర నాయకుడు కాల్వ నరేశ్ సోమవారం తెలిపారు. తై బజార్ కట్టకుండా వారిపై కట్టెలతో దాడిచేయడం దారుణమని వాపోయారు.

పదోన్నతులతో మరింత బాధ్యత: సీపీ

సిద్దిపేటకమాన్: పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని సీపీ అనురాధ అన్నారు. ఏఆర్ కానిస్టేబుల్ స్థాయి నుంచి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన మల్లికార్జున్, రమేశ్, శ్రీనివాస్‌ను ఆమె సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పదోన్నతి పొందిన వారు రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు డీసీపీ సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర పోలీసు సంఘం ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, పీఆర్‌ఓ మల్లికార్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను అవమానించడం సరికాదు

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నేత బీరన్న



చేర్యాల(సిద్దిపేట): స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు చెప్పుల దండవేసి అవమానించడం సరికాదని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ కంట్రోల్ కమిటీ చైర్మన్ అందె బీరన్న అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తాడూరులో జరిగిన ఘటనను తీవ్రంగా ఖండించారు. చేర్యాల ప్రాంతంలో అభివృద్ధిని పక్కన పెట్టి పరస్పరం దాడులు చేసుకోవడం కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలకు మంచిది కాదన్నారు. అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సంక్షిప్త వార్తలు

◆ సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



చేర్యాల(సిద్దిపేట): పట్టణానికి చెందిన కందూరి యాదమ్మకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.19,500ల చెక్కును సోమవారం బీఆర్‌ఎస్ యూత్ నాలుగు మండలాల ఇన్‌చార్జి శివగారి అంజయ్య అందజేశారు. ఆయన వెంట నాయకులు భిక్షపతి, చంద్రారెడ్డి, శీను, వెంకటయ్య, చెన్నయ్య, నర్సయ్య ఉన్నారు.

పెద్దగుండవెల్లిలో..

దుబ్బాకరూరల్: మండలంలోని పెద్దగుండవెల్లికి చెందిన బిట్ల శివకు రూ.60వేలు, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సంతోష్‌కు రూ.42వేలు మంజూరైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంగరి రవి అందజేశారు. ఆయన వెంట ఉపాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, సాయి, భాస్కర్‌గౌడ్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ మాట నిలుపుకున్న కాంగ్రెస్

కోహెడ(హుస్నాబాద్): కులగణనపై కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన మాటను నిలుపుకుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, మండల యూత్ కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కులగణన బిల్లును అమలు చేయడం అభినందనీయం అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

◆ మహాధర్నాకు తరలి వెళ్లిన కార్మికులు

జగదేవ్‌పూర్(గజ్వేల్): భవననిర్మాణ రంగాల కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీఎస్‌ఆర్‌కేఎస్ ఆధ్వర్యంలో తలపెట్టిన మహాధర్నా కార్యక్రమానికి సోమవారం జగదేవ్‌పూర్ మండలం నుంచి అధిక సంఖ్యలో కార్మికులు వాహనాల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు భిక్షపతి మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. కార్యక్రమంలో కార్మికులు ఆశయ్య, రాజు, కనకయ్య, మల్లేశం, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

◆ నేడు రథసప్తమి ఉత్సవాలు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): రథసప్తమిని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రంలో వ్యాస మహర్షి యోగా సొసైటీ ఆధ్వర్యంలో సూర్యనమస్కారాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు యోగా శిక్షకుడు తోట సతీశ్ సోమవారం తెలిపారు. జిల్లా కేంద్రంలోని కోమటి చెరువు ఆవరణలోని రూబీ నెక్లెస్ రోడ్‌లో ఉదయం 5.50గంటల నుంచి సామూహిక సూర్యనమస్కారాలు చేయనున్నట్లు మంగళవారం తెలిపారు. ఆసక్తి కలిగిన వారు సకాలంలో హాజరుకావాలని కోరారు.

కల్యాణం.. కమనీయం

దుబ్బాక: భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతున్న దుబ్బాక మున్సిపల్ చేర్వాపూర్ అనంత మహాలక్ష్మీ ఆలయంలో సోమవారం అనంతమహాలక్ష్మీ పద్మనాభస్వామివారి కల్యాణోత్సవం కనుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా సామూహిక కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు.


కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

‘లక్ష డప్పులు..’ను విజయవంతం చేయండి

హైదరాబాద్‌లో మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో 7వ తేదీన చేపట్టనున్న లక్ష డప్పులు, వెయ్యి గొంతులు సాంస్కృతిక మహాప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నేతలు సోమవారం పిలుపునిచ్చారు. పలుచోట్ల ఆ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.


చేర్యాల(సిద్దిపేట): పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

చేర్యాల(సిద్దిపేట)/చిన్నకోడూరు(సిద్దిపేట)/జగదేవ్‌పూర్(గజ్వేల్)/నంగునూరు(సిద్దిపేట): ముస్త్యాల గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షుడు పెద్దింటి మహేందర్ మాట్లాడుతూ మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజాస్వామిక వాదులు మనిషికో డప్పుతో తరలి రావాలన్నారు. కార్యక్రమంలో విక్రమ్, హరి, ఉదయ్‌కుమార్, రాజ్‌కుమార్, వెంకటేష్, శివకుమార్, చందు, శ్రీకాంత్, జి.మైసయ్య, రమేశ్, నాగేశ్, బాబూరావు, సాగర్, ప్రశాంత్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే చిన్నకోడూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జెర్రిపోతుల లక్ష్మణ్ మాట్లాడారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో అరుణ్, రంజిత్, మల్లేశం, మహేశ్ తదితరులు పాల్గొన్నారు. జగదేవ్‌పూర్‌లో ఎమ్మార్పీఎస్ జేఏసీ నాయకులు యాదగిరి, రాజు, శివ, రామస్వామి, గణేష్, బాబులు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కరుణకర్, బాబు, నర్సింహులు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు. నంగునూరులో ఏఎస్పీ మండలాధ్యక్షుడు బాలరాజు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు, యాదయ్య, నరేశ్, కనకయ్య, హరిబాబు, భూమయ్య, రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపులను తొలగించండి

మద్దూరు(హుస్నాబాద్): మండలంలో విచ్చలవిడిగా నిర్వహిస్తున్న బెల్టు షాపులను తొలగించాలని సీపీయం మండల కార్యదర్శి ఎండీ షఫీ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులను నిర్వహిస్తున్నారన్నారు. ఉదయం 5 గంటల నుంచి రాత్రి 12 వరకు దుకాణాలు నడుస్తున్నాయని, దీంతో పేదల కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని వాపోయారు. ఎక్సైజ్ అధికారులు, పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గ్రామాల్లో బెల్టు షాపులను తొలగించని పక్షంలో మహిళలను ఏకంచేసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. నాయకులు కనకయ్య, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎండీ షఫీ

వైఎఫ్‌ఎస్‌ఐతో యువత శక్తివంతం

ప్రిన్సిపాల్ డాక్టర్ జీవన్‌కుమార్

సిద్దిపేటఎడ్యుకేషన్: యువతను శక్తివంతం చేసేందుకు యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్(వైఎఫ్‌ఎస్‌ఐ) కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవన్‌కుమార్ అన్నారు. కళాశాలలో సోమవారం వైఎఫ్‌ఎస్‌ఐ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నేడు అనేక నూతన ఆవిష్కరణలు వస్తున్నాయని, దానికి అనుగుణంగా విద్యార్థినులును తీర్చిదిద్దడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. వైఎఫ్‌ఎస్‌ఐ కన్వీనర్ డాక్టర్ సామ సువర్ణాదేవి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో వినూత్నంగా ఆలోచించే వారే విజయం సాధిస్తారన్నారు. నూతన ఆలోచనలో విద్యార్థినులు ముందుకు సాగాలని సూచించారు. అధ్యాపకులు డాక్టర్ స్రవంతి, హరిప్రసాద్, తిరుపతి, బాల్‌లక్ష్మి, నాగరాణి, వీణ, సంతోష్, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ రైతు మృతి

బెజ్జంకి(సిద్దిపేట): చికిత్స పొందుతూ రైతు మృతి చెందిన ఘటన మండలంలోని రెగ్యులపల్లెలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ జె.కృష్ణారెడ్డి కథనం ప్రకారం.. రేగులపల్లికి చెందిన రైతు ఉత్కం రాజయ్య తనను వరసకు బావైన న్యాల కనకయ్య భూమి విషయంలో వేధిస్తున్నాడు. దీంతో మనస్తాపానికిగురై గత నెల 24న క్రిమిసంహారక మందు తాగాడు. దీంతో కుటుంబ సభ్యులు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. అతడి భార్య సుగుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

మద్దూరు(హుస్నాబాద్): వరంగల్–నల్లగొండ–ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి అమలులో ఉందని, నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ఏజీ రహీం హెచ్చరించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మార్చి 3వ తేదీ వరకు నియమావళి అమలులో ఉంటుందన్నారు. అనుమతులు లేకుండా గ్రామాలో ఎలాంటి ర్యాలీలు, ప్రచారం నిర్వహించకూడదని, ప్రభుత్వ కార్యాలయాలలో పార్టీలకు సంబంధించిన చిహ్నాలు, జెండాలు ఉండకుండా చూసుకోవాలని సూచించారు. మద్దూరు హైస్కూల్‌లో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

9 నుంచి వాలీబాల్ టోర్నీ

చిన్నకోడూరు(సిద్దిపేట)/నంగునూరు(సిద్దిపేట): మాజీ సీఎం కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని 9 నుంచి మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు బీఆర్‌ఎస్వీ మండల అధ్యక్షుడు రాజు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆసక్తిగల క్రీడాకారులు 7వ తేదీలోగా వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. మొదటి బహుమతి రూ.లక్ష, రెండో బహుమతి రూ.75 వేలు, మూడో బహుమతి రూ.50వేలుగా నిర్ణయించినట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 8008809171ను సంప్రదించాలని సూచించారు. అలాగే నంగునూరులో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగంగౌడ్ మాట్లాడుతూ మంగళ, బుధవారం టోర్నమెంట్ నిర్వహిస్తామన్నారు. భూపేష్, శ్రీకాంత్‌రెడ్డి, సోమిరెడ్డి, రమేశ్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● ఘనంగా జెండా పండుగ


జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నంగునూరు(సిద్దిపేట): బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అనగోని లింగంగౌడ్ ఆధ్వర్యంలో జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. అక్కేనపల్లి, గట్టమల్యాల, సంతోష్‌నగర్ గ్రామాల్లో పండుగ నిర్వహించి తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పార్టీ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు భూపేశ్, సోమిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సారయ్య, మల్లయ్య, వెంకట్‌రెడ్డి, వేణుగోపాల్, భిక్షపతి, తిరుపతి, నరేశ్, కృష్ణారెడ్డి, నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.